మసకబారిన సంక్రాంతి శోభ

⇒ పండుగ వాతావరణాన్ని పట్టించుకోని యువత

⇒ సంస్కృతి, సంప్రదాయాలంటే ఏమాత్రం గౌరవం లేని ధోరణి

⇒ హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలపై చిన్నచూపు

⇒ నేటి యువత మాత్రం సెల్‌ఫోన్లు, ఐఫోన్ల పైనే మోజు

సంక్రాతి పండుగ వచ్చిదంటే మహానగరంలో పల్లె జీవితంలో కొత్త కాంతి వచ్చేది. కాని ప్రస్తుతం కాంక్రీట్ జంగిల్‌లో సంక్రాంతి శోభ కనిపించడంలేదు. మహా నగరంలోని బస్తీలో భోగిమంటలు, హరిదాస్ కీర్తనలు చేసుకుంటూ, గంగిరెద్దు సన్యాయి వ్యాయిస్తూ వచ్చేవారు. అసలు వారిని చూద్దామంటే నగరంలో కనిపించడంలేదు. దీంతో సంక్రాంతి పండుగ వాతావరణం లేకుండా పోయింది. దీనికితోడు నేటి యువత అధికంగా సెల్‌ఫోన్, ఐఫోన్‌పై పెట్టినంత,పండుగలపై ఏమాత్రం దృష్టి పెట్టకపోవడంతో అసలు పండుగ లాగ లేకుండా పోయింది.

గోషామహల్, జనవరి 14 ప్రభాతవార్త: కేవలం కొంతమంది యువకులు కేవలం గాలిపటాలు ఎగురవేయడం కనిపించడం తప్ప. దీనికితోడు మహిళలు తమ నివాసాల ముందు రంగు రంగుల ముగ్గులు తప్ప.. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలనుంచి వలసవచ్చి పట్టణాలలో ఉన్న వారు తమ సంక్రాంతి పండుగను ఎంతో ఘనంగా జరుపుకునే వారు.మూడు రోజుల పండుగను భోగి మంటలతో పాటు సంక్రాంతి పండుగను,కనుము ఎంతో కుటుంబ సమేతంగా జరుపుకునే వారు. అసలు సంక్రాంతి పండుగ సూర్యుడి పయనంతో ముడిపడిన సంక్రాంతి పండుగకు ఎంతో ప్రత్యేకత ఉంది.సంక్రాంతి పండుగంటే నెలరోజుల పండుగ డిసెంబర్ 15లేదా 16 రోజున ప్రారంభమై జనవరి 15వ తేదిన ముగిస్తుంది.కాని ఈసారి16వ తేదిన ముగిస్తుంది.సంక్రాంతి పండుగను ప్రజలు మరిచి పోయినా హరిదాసులు గుర్తు చేస్తారు. తెల్లవారు జామునే కురిసే మంచులో కరిచే చలిగాల్లిలో హరిలో రంగహారీ అంటూ రాగాలు తీస్తూ రాగానుగుణంగా అడుగులు వేస్తూ రాగాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ చిడతలు వాయిస్తూ ఇంటింటికి వచ్చేవారు.అసలు హరిదాసులు వచ్చిరంటే సంక్రాంతిపండుగ వచ్చినట్లు గుర్తు చేసుకునేవారు.అదే విధంగా ప్రతి ఇంటి ముందు గోబ్బెమ్మలు పెట్టి రంగు, రంగుల ముగ్గులతో ఆలకరించే వారు.ఇంటిముందు కలపి చల్లుకోవడం లేదు. పెడమాదిరిగా ఉన్న రంగుతో కలపి చల్లుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించిన పంటను తమ నివాసాలలోకి తీసుకుని వచ్చి ఎడ్లబండి, ఆవులను అందంగా అలకరించుకుని తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా జరుపుకునే వారు.గ్రామీణ ప్రాంతంలో ఏడ్ల బండ్లు, పశువులు లేకుండా పోవడంతో ట్రాక్టర్ల ద్వారా వ్యవ సాయం చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగయ్యే ప్రమాదం ముంచుకు వస్తుంది. సంక్రాంతి పండుగ ప్రాచు ర్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలిసేవిధంగా చూడాల్సిన భాద్యత ఎంతైనా ఉంది.

నగరానికి పల్లె సంస్కృతి

సంక్రాంతి వేళ.. ఆనంద హేల
పట్నం గూటికి పండగొచ్చింది

సిటీలో చాలా మంది సొంతూళ్లకు వెళ్లగా.. స్థానికంగా ఉండేవారు కాలనీల్లో తెల్లవారుజామునే ఇళ్లు, ప్రధాన కూడళ్ల వద్ద కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో కలిసి భోగి మంటలు వేసి దాని చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి వాయినాలు ఇచ్చిపుట్టుకున్నారు. నెక్లెస్ రోడ్డులో ఆదివారం పెద్ద ఎత్తున జనం పతంగులు ఎగురవేస్తూ క ు. నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డాక్టర్ లక్ష్మణ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు కైట్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు సందడిగా సాగుతున్నాయి. హరిదాసుల కీర్తనలు, గంఒగిరెద్దులు, బొమ్మల కొలువు చిన్నారులకు ఆకట్టుకుంటున్నాయి.

సిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. పట్నంలో పల్లె సంస్కృతి వెల్లివిరిసింది. ఆదివారం భోగి మంటలు..గొబ్బెమ్మలు..పతంగులు..గంగిరెద్దులు.. హరిదాసులతో నగరానికి సంక్రాంతి కళ వచ్చింది. రంగు రంగుల రంగవల్లులు..ఆకాశాన్నంటుతున్న పతంగులు..తీపి, కారం రుచుల ఘుమఘుమలు. కొత్త దుస్తులతో కళకళలు..పండగ షాపింగ్‌లతో నగరం కొత్త కాంతిని సంతరించుకుంది.

బోడుప్పల్‌లోని కేశవనగర్ కాలనీలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం

చైనా మాంజాతో ఆర్మీ అధికారి దుర్మరణం

ఆర్మీ అధికారి కోటేశ్వర్‌రావ్

నార్సింగి, జనవరి 14 ప్రభాతవార్త : విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న ఓ ఆర్మీ అధికారి చైనా మాంజా మెడకు చుట్టు కోవడంతో దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన లంగర్‌హౌస్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం పెద్ద వాల్తేరు గ్రామానికి చెందిన కాగితాల కోటేశ్వరరావ్(30) హైదరాబాద్ నగరంలోని లంగర్‌హౌస్ మిలిటరీ ఆసుపత్రి లో ఆర్మీ అధికారిగా ఉద్యోగం చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఇతడు శనివారం సాయంత్రం విధులు ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా లంగర్‌హౌస్ బ్రిడ్జిపైన ఆయన మెడకు ఓ పతంగి మాంజా చుట్టు కొంది. ఆది ఆయన గొంతును కోసేయడంతో తీవ్ర రక్తస్రావం అయ్యి, స్పృహ కోల్పోయారు. స్థానికులు గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మృతి చెందారని వైద్యులు ప్రకటించారు. ఆయన మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లంగర్‌హౌస్ పోలీసులు తెలిపారు.

రేపు టిటిడి గోదాదేవి కల్యాణ మహోత్సవం

సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: ధనుర్మాసంను పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీ ఉదయం లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహ కులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని టిటిడి డిప్యూటి ఈవో రమేష్‌బాబు చెప్పారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

జీడిమెట్ల, జనవరి 14, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో, శివాలయ నగర్‌లో శ్రీదుర్గా భవాని అమ్మవారి గుడి వెనకాల చెట్ల పొదలలో కుళ్ళిపోయిన స్థితిలో ఒక మహిళా మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సూరారం పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ నారాయణసింగ్‌లు పేర్కొన్నారు.

28 నుంచి సుందరకాండ కార్యసిద్ధి హోమం

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు 'అష్టోత్తర శత హనుమాన్ చాలీసా సహిత శ్రీమత్ సుందరకాండ కార్యసిద్ధి హోమం' నిర్వహించబోతున్నట్లు ఆలయం ఈవో మాచర్ల దేవనాథం వివరించారు. భక్తుల క్షేమం, లోకకల్యాణార్థం, వివాహం, నవగ్రహదోష నివారణ, ఉద్యోగ ప్రాప్తి, పదోన్నతి, వ్యాపారాభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్యసిద్ధికి మహిమాన్వితుడైన ఆంజనేయస్వామి సంపూర్ణ అనుగ్రహం కోసం కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వివరించారు.

క్లాట్ ఎంట్రన్స్ పరీక్షలో పాతబస్తీ విద్యార్థికి 66వ ర్యాంక్

యాకుత్‌పుర, జనవరి 14 ప్రభాతవార్త : పాతబస్తీకి చెందిన ఎస్.విజయ్ అమృత్‌కు అఖిల భారత్ స్థాయిలో నిర్వహించే కామన్ లా అడి ్మషన్ టెస్ట్ (క్లాట్ 2024 పిజి)లో 66వ ర్యాంక్ లభించింది.66వ ర్యాంక్ సాధించిన ఎస్.విజయ్ అమృత్ నల్సార్ కాలేజ్ ఆఫ్ లాలో సీటు సాధించారు. ఎల్‌ఎల్‌ఎం కోర్సులో సీటు సాధించిన విజయ్ అమృత్‌ను మహాత్మా గాంధీ లా కళాశాల అధ్యాపకులు, పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

రెండవ రోజు పెరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

పూసలబస్తీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా శ్రీగోదానాధుల కల్యాణం

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త : నగరంలోని సైదాబాద్ ఉన్న పూసలబస్తీ శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గోదానాధుల కళ్యాణం రంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు రాహుల్ మహరాజ్ ఆధ్వర్యంలో వెలగపూడి నరసింహాచార్యులు, తిరుప్పాలై ప్రవచన కర్త శ్రీమాన్ కొవ్వాండూరి శ్రీధరాచార్యులు పూజా కార్యక్రమాలతో కళ్యాణం ఘనంగా జరిగింది. మనోహర్, చంద్రకళ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. మురళీ మనోహర్ , వరలక్ష్మి దంపతులు కళ్యాణదాతలుగా వ్యవహరించారు. కావేటి మురళి బ్రదర్స్ అన్నదానం చేశారు. అలయ కమిటీ చైర్మన్ ఎం అశోక్, కో చైర్మన్ ఎన్ భాస్కర్ పర్యవేక్షణలో కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటి నేతలు చంద్రమౌళి, ఎం సృజన్‌కుమార్, పురుషోత్తందాస్, పి రుద్రదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లన్నీ ఖాళీ

సంక్రాంతికి సొంతూరికి తరలిన నగరవాసులు

ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు

రెండ్రోజుల్లో టోల్‌గేట్లు దాటిన మూడు లక్షలకుపైగా వాహనాలు

బోసిపోయిన నగర రహదారులు.. నగర రోడ్లన్నీ ఖాళీగా కనిపించాయి. గ్రేటర్ నుంచి మూడు రోజులుగా లక్షల్లో ప్రజలు సొంతూళ్లకు వెళ్లడంతో నగరంలోని ప్రధాన రహదారులు బోసిపోయాయి. దీంతో 65 శాతం ట్రాఫిక్ తగ్గింది. సంక్రాంతికి ముందు గంటలకు 25 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్న నగరవాసులు వాహన వేగం ఆదివారం గంటలకు 35కి.మీ పెరిగింది.

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త : సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో ప్రయానికుల రద్దీ కొనసాగింది. జిల్లాలకు వెళ్లేదారుల, నేషనల్ హైవేలతో పాటు ఔటర్‌రింగ్ రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతికి తెలంగాణ, ఏపీ జిల్లాలకు టిఎస్ ఆర్టీసి షెడ్యూల్ బస్సులతో పాటు ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం రెగ్యులర్ బస్సులతో పాటు మరో 4,426 బస్సులను అదనంగా నడిపేందుకు ఆర్టీసి ప్రణాళికలను సిద్ధం చేసింది. 650 బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించారు. ఇప్పటికే అన్ని రెగ్యులర్ బస్సుల్లో రిజర్వేషన్లు భర్తీ అయినట్లు అధికారులు తెలి పారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగునంగా ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.443 ప్రత్యేక బస్సులు నడిపించామని, రాత్రి వరకు మరో వంద బస్సులు నడిచే అవకాశముందని ఆర్టీసి అధికారులు పేర్కొన్నారు.

ఔటర్‌పై బారులు.. సొం తూళ్లకు వెళ్లే వారితో ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి. ర్భధానంగా పెద్ద అంబర్‌పేట ఇంటర్‌చేంజ్, శంషాబాద్ ఇంటర్‌చేంజ్‌ల నుంచి భారీగా కార్లు తరలాయి. ఔటర్ రింగ్ రోడ్డు సాధారణంగా రోజుకు 1.30 లక్షల వాహనాలు ప్రయాణిస్తుండగా, పండుగ నేపథ్యంలో రోజువారి కంటే 30వేలకు పైగా ఎక్కువగా ప్రయాణించాయి.నగరంతో సిబ్బంది పెట్రోలింగ్ గస్తీ పెంచారు. భాగ్య నగరం ఖాళీ అయింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరవాసులు సొంతూళ్లకు వెళ్లిపోయారు. వ్యక్తిగత వాహనాలు, బస్సులు, ప్రైవేటు వాహనాలలో పయనమ య్యా రు. దీంతో ఔటర్, జాతీయ రహదారులు వాహనాలతో కిక్కిరి సోయాయి. ప్రధానంగా విజయవాడ, బెంగళూరు, వరంగల్ హైవేలలోని టోల్‌గేట్ల వద్ద వాహనాలు బారులు తీరారు. ఆది వారం భోగి

ఎల్‌బినగర్ పై ఓవర్..

కావడంతో శనివారం, శుక్రవారాల్లో నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు వెళ్లారు. ఈ రెండు రోజుల్లో సుమారు మూడు లక్షల పైనే వాహనాలు ఆయా హైవేలలోని లోటోగేట్లను దాటాయని ట్రాఫిక్ పోలీసులు అంచనా వేస్తున్నారు.

పెరేడ్ మైదానంలో ఆకాశాన్ని అంటేలా పతంగుల పండుగ

విభిన్న మైన గాలి పటాల విన్యాసాలు

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నోరూరిస్తున్న వివిధ రకాల స్వీట్లు

పరేడ్ మైదానానికి పోటెత్తిన కైట్ లవర్స్

బేగంపేట జనవరి 14, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి సంబురాలను అంబరాన్నంటేలా నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం రోజు ఆర్భాటంగా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించింది. రెండవ రోజు ఆదివారం కావడంతో

మిగతా సిటీ 2వ పేజీలో

భారత్ జోడో న్యాయ్ యాత్రతో దేశ రాజకీయాలలో మార్పు

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నేటి నుంచి చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర భారత దేశ రాజకీయాలను సమూలంగా మార్చేస్తుందని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జీ కె.వెంకటేష్ అన్నారు. రాహుల్ గాంధీ చేపడు తున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం చార్మినార్ శ్రీ భాగ్య లక్ష్మీ మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కె.సురేష్ బాబు,జి.శ్రీని వాస్,వై.నందకుమార్ పాల్గొన్నారు.

గుజరాత్ ఏక్తా మహోత్సవ్-24లో భాగంగా జరిగిన కిడ్స్ వాకింగ్ ర్యాంప్‌లో పాల్గొన్న చిన్నారులు

శ్రీనగర్ కాలనీలో ముగ్గుల పోటీలు

ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త : రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలలో పాల్గొన్న బాలికలకు బహుమతులు అందజేశారు.

నగరంలో ఘనంగా భోగి పర్వదినం

కుటుంబ సభ్యులతో భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పీపుల్స్‌ప్లాజాలో కైట్ ఫెస్టివల్ లో పతంగి ఎగుర వేస్తున్న మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

కెపిహెచ్‌బి కాలనీ.. భోగి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలలో పాల్గొని భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పోరే టర్లకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బంధు మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భోగి పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుం టున్నానని గాంధీ తెలియజేశారు. భోగి నాడు తెల్లవారు జామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారని అంతేకాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి కొత్త మార్గం లోకి పయనించాలని దీని అర్థమని తెలియజేశారు.

మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే పండుగలు గొప్పగా జరుపుకోవాలి: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

బేగంపేట.. మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పండుగలను గొప్పగా జరుపుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్‌ప్లాజాలో తలసాని పతంగులను ఎగుర వేసి సందడి చేసారు.చిన్నారుల కు పతం గులను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనకు ఉన్నన్ని పండుగలు మరెవరికి లేవని చెప్పారు. ఈ పండుగలు మన సంస్కృతిని మరింత పెంపొందిస్తా యని అన్నారు.వివిధ రకాల వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు,ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగ వల్లులతో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపు కుంటామని అన్నారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా పతం గులను ఎగురవేసి సంక్రాంతి సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.(పతి తల్లి దండ్రులు తమ పిల్లల కు పండుగల విశిష్టతను తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,శ్రీహరి,శైలేందర్, నాగులు, బాబూరావు, ఆనంద్‌పాటిల్, అరుణ్‌భట్, మహేందర్,ఆరిఫ్,సత్యనారాయణ పాల్గొన్నారు.

పెరేడ్ మైదానంలో ఆకాశాన్ని అంటేలా పతంగుల పండుగ

స్వీట్ల మేళాలో.. కైట్ ఫెస్టివల్‌ను వీక్షిస్తున్న ఔత్సాహికులు

చేరుకున్న నిపుణులైన అంతర్జాతీయ కైట్ ఫ్లేయర్స్ 40మంది,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 60మంది కైట్ ఫ్లేయర్లు ఆ వేడుకల్లో పాల్గొని వివిధ రకాలైన పతంగులను ఎగుర వేస్తుండటంతో వాటి విన్యాసాలను చూసి ఆనందించేందుకు ప్రజలు పరేడ్ మైదనానికి భారీగా తరలి వస్తున్నారు.రాత్రివేళ సైతం వీటిని ఎగుర వేస్తుండటం అవి ప్రత్యేకంగా కనిపిస్తుండటంతో సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు స్వీటు

మొదటి పేజీ తరువాయి..

పరేడ్ మైదానంలో జరుగుతున్న కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు నగర వాసులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కైట్ లవర్స్ తరలి రావడంతో పరేడ్ మైదానంలో సందడిగా మారింది.ఈ ఫెస్టివల్ చూసేందుకు వచ్చే వారికి అందరికీ ఉచితంగా ప్రవేశం కల్పిస్తుండటంతో బస్సులు,మెట్రో రైళ్లలో,వాహనాలలో కైట్ లవర్స్ ఇక్కడికి తరలి వస్తున్నారు.ఇది సోమవారం వరకు కొనసాగుతుండటంతో మరింత సంఖ్యలో నగర వాసులు తరలి వచ్చే అవకాశం ఉంది.అయితే అధికారులు ఇప్పటికే ఈ పరేడ్ మైదానానికి చేరుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెట్రో రైళ్లలో వచ్చే వారి కోసం సూచిక బోర్డులు ఏర్పాటు చేసారు.పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఇక్కడికి తరలి వస్తున్నారు.మూడు రోజుల్లో సుమారు 15లక్షల మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే 16దేశాల నుంచి పరేడ్ మైదనానికి ఫెస్టివల్‌లో 400 రకాల మిఠాయిలు నోరూరిస్తున్నాయి. ఇంకో వైపు మూడు రోజుల పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో కట్టిపడేస్తున్నాయి.కైట్ ఫ్లేయర్స్ కోసం ఇక్కడ ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేసారు.

రెండవ రోజు...

సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో రెండవ రోజు 26రాష్ట్రాలు మరియూ 10దేశాల నుంచి దాదాపు 400 స్టాల్స్,వివిధ రకాలైన 700 పైగా స్వీట్లు ఇక్కడ అందుబాటులో ఉంచారు. తెలంగాణాలో ఉంటున్న వివిధ వర్గాలకు చెందిన గృహిణులు తయారు చేసిన హోమ్‌మేడ్ స్వీట్లు అందుబాటులో ఉన్నాయి.ఆదివారం వరకు 6లక్షల మంది సందర్శకులు సందర్శించినట్లు నిర్వహకులు తెలియజేసారు. అర్జెంటీనా, ఇథియోపియా, ఇరాన్,పాలస్తీనా,టర్కీ,ఖజికిస్తాన్,సాయంత్రం గం 6నుంచి గం 9ల వరకు ఏర్పాటు చేసిన విభిన్నమైన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అలరిస్తున్నాయి.

పుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్సు పుట్ బోర్డు ప్రయాణిస్తూ ప్రమాదవ శాత్తు కింద పడి గురుతు తెలియని వ్యక్తి ఆ స్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10వ తేదిన ఉదయం 7.45 నిమిషాల సమయం లో ఉప్పల్‌రింగ్‌రోడ్డు నుంచి మెహిదిపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని వ్యక్తి ఎక్కాడు. రాజ్యలక్ష్మి సినిమా దియేటర్ వద్ద యు టర్న్ తీసుకుంటుండగా కండక్టర్ పుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తిని టికెట్ తీసుకోమని కోరారు. దీంతో ఆయ వ్యక్తి టిక్కెట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తూ బస్సు కింద నుంచి పడిపోయినట్లు తెలిపారు. ఆర్టీసి డ్రైవర్ ఎ.శ్రీనివాస్ వెంటనే అతనిని అంబులెన్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అతనిని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కోసం పూజలు

బడంగ్‌పేట్ కాశీబుగ్గలో పూజలు చేసి 1116 కొబ్బరికాయలు కొట్టిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రెండవ విడతగా చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర విజయవంతం కావాలని తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆమె భోగి పండుగ రోజు ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లోనున్న చారిత్రక కాశీబుగ్గ దేవాలయంలో పార్టీ నాయకులతో కలిసి శివునికి ప్రత్యేక పూజలు చేసి రాహుల్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ 1116 కొబ్బరి కాయలు కొట్టారు ఈ కార్ యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, పార్టీ సీనియర్ నాయకులు గట్టు మహిపాల్, నవారు మల్లారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, కొవ్వూరు రాకేష్, సామ భాస్కర్‌రెడ్డి, దాసరి కిరణ్ పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు, జంపన

తిరుప్పావై ప్రత్యేక పూజలు

కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 35 రోజులుగా తిరుప్పావై పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం లక్ష పుష్పార్చన కార్యాక్రాన్ని ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కంటోన్మెంట్ ప్రజలు సుఖఃశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆకాంక్షించారు. ఈ కార్యాక్రమంలో ఆనంద్‌బాబు, సదా, రాజు, నారాయణ, బాలరాజ్, బొట్టకిషన్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో గంగపుత్రం సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలో పాల్గొన్న శిల్పా రామేశ్వర్ గౌడ్

అడ్డగుట్ట, జనవరి 14 ప్రభాతవార్త: అడ్డగుట్టలోని బోయబస్తీలో గంగపుత్ర సంఘం ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కోడలు శిల్పా రామేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, గంగపుత్ర సంఘం నేతలు పాల్గొన్నారు.

గాలి పటాల పంపిణి

చిన్నారులకు గాలి పటాలను పంపిణి చేస్తున్న మురళీమోహన్‌సింగ్

అష్టల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాం తి పండుగను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరగానే ఈయేడు కూడా బాలవీర్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో చిన్నా రులకు తెలంగాణ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ ఛైర్మన్ మురళీమోహన్‌అశోకింగ్ గాలిపటాలను అందచేశారు.

మట్టి ప్రమీదలు పంపిణి

మట్టి ప్రమీదలు పంపిణి చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అష్టల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు దీపాలు వెలుగించేం దుకు గాను మహిళలకు మట్టి ప్రమీదలను పంపిణి చేస్తున్నట్లు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్ రావుగుప్త తెలిపారు.ఆదివారం గౌలిగూడచమన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తేదిన దీపాలను వెలిగించేందు ప్రజలకు భజరంగ్‌సేనా తరుపున మట్టి ప్రమీదలను అందచేశారు.ఈకార్యక్రమంలో మధుచౌదరి, వై. శ్రీనివాస్, ఎన్. కె.శర్మ, అరుణ్‌సింగ్, సంగేమేశ్వర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మంచి సమాజంలో గుర్తింపు

కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : విద్యార్థులు మంచి క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చార్మినార్ ఎసిపి రు ద్ర భాస్కర్ అన్నారు.పాతబస్తీ ఉర్దూమస్కాన్‌లో ఆదివారం జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ మొగల్‌పుర బ్రాంచ్ వార్షి కోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యం ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఎసిపి రుద్ర భాస్కర్‌బాల, బాలికలకు మెమెంటోలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎండి మహ్మద్ సాధిక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్ని ఆలయాల్లో రామ భజనలు జరగాలి

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి దేవాలయాన్ని శుభ్రంచేస్తున్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా అన్ని పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో 'స్వచ్ఛత అభియాన్' కార్యక్ర మంలో భాగంగా ప్రధానమంత్రి మోదీ పరిశుభ్ర తకు పిలుపునిచ్చిన మేరకు ఆదివారం గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మీడియా ప్రతినిధులతో డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ఉపవాస దీక్ష చేపట్టి 500 ఏళ్ళ హిందువుల కల సాకారానికి ప్రతీకగా అయోధ్యలో భవ్య రామమందిర అయోధ్య శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్టలో భాగస్వాములు కాబోతున్న కారణజన్ముడు ప్రధానమంత్రి మోదీ అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో రామభజనలు జరగాలని, అన్ని ఇళ్లల్లో దీపాలను వెలగించి, అయోధ్యా రాముడిని పూజించాని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారని అన్నారు. రాములవారి నామంతో మారుమోగిపోవాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రామ్ లల్లా ప్రాణప్రతి ష్టోత్స వం కోసం దేశప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తు న్నారన్నారు. విగ్రహ ప్రాణప్రతిష్టలో కారణజన్ముడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపవాస దీక్ష చేపట్టి భాగస్వాములు కాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపిఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రమేశ్‌రామ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ నేతలు శ్రీకాంత్, నేతలు చిన్న, ఆకుల సురేందర్, స్వామిరెడ్డి, మహమూద్, సురేశ్, నర్సింహా, ఆనంద్‌రావు, సంతోష్, తేజా, మంగమ్మ, సంయుక్త రాణి, కవి, స్వరూప, జయ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

సినీనటుడు శోభన్ బాబు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 14 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో సినీనటుడు శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శోభన్ బాబు సేవాసమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పద్మారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్సార్ వర్మ, సమితి చైర్మన్ తమ్మలి రామ కృష్ణ ఆధ్వర్యంలో తార్నాకలో శోభన్ బాబు జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శోభన్ బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూ తన సంవత్స ర కేలండర్‌ను ఆవిష్కరించారు. సేవా సమితి చైర్మన్ తుమ్మలి రామకృష్ణ మాట్లాడుతూ శోభన్ బాబు విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల21న రవీంద్రభారతిలో శోభన్ బాబు జయంతిని ఘ నంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు.అనంతరం ప్రజల కు స్వీట్లు, పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ సాయి కమారాజు, అభిమా నులు ఆర్కేపురం శ్రీను, అశోక్, గంగాధర్, ప్రసాద్, జగన్, కాజిపేట శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ప్రేమలత, జ్యోతి, అన్నపూర్ణ, సుజాత, రమాదేవి పలువురు పాల్గొన్నారు.

వృద్ధురాలికి అరుదైన శ్రస్త చికిత్స

అష్టల్‌గంజ్, జనవరి 14 ప్రభాతవార్త: శ్వాస సమస్యతో భాదపడుతూ ప్రాణా పాయస్థితిలో ఓ ఆసుపత్రికి వచ్చిన ఓ వృద్ధురాలికి వైద్యులు ఆరుదైన శ్రస్త చికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడారు.ఆసుపత్రిలో అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ కార్డియాథోరసిక్,హార్ట్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కె.వి.రాజశేఖర్ వివరాలను వెల్లడించారు.ఇటివల రంగు సుబ్బమ్మ(65)చాతి నొప్పి,శ్వాస తీసుకోవడం కష్టతరంగా కావడంతో ఆమె కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించడంతో అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పెద్దాస్పత్రికి వెళ్లాలని సూచించారు.దీంతో ఇటివల ఆసుపత్రికి రాగా సుబ్బమ్మకు శస్రచికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని తెలిపారు.దాదాపు శ్రమించి శస్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడమన్నారు.వైద్య పరి భాషలో ఈ శస్ర చికిత్సను వాల్వ్ స్పేరింగ్ ఆమోమెటి క్,రూట్ రీప్లేస్‌మెంట్(డేవిడ్ ప్రొజిసర్ అంటారని ఆయన తెలిపారు.ఎస్.స్వామి,సన్నీ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణ

నియామకపు పత్రాన్ని అందుకుంటున్న మాదాసు బాలకృష్ణ

నాచారం, జనవరి 14 ప్రభాతవార్త: యూనివర్సల్ హుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మాదాసు బాలకృష్ణను నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సల్ హ్యుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆరుట్ల అంజి రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి వాడె రామకృష్ణారెడ్డి,జాతీయ కోషాధికారి బైకెన్ కృష్ణ నియామకపు పత్రాన్ని బాలకృష్ణకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అధ్యక్షులుగా నియమించడానికి కృషి చేసిన యూనివర్సల్ హ్యుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు కృతజ్ఞ తలు చెప్పారు.

రెయిన్బో హోంలో సంక్రాంతి వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతికుమార్,ఎస్.శైలజ దంపతులు

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమాలోని రెయిన్బో హోం అనాథ బాలికల నిలయంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు రిగాయి.పాతబస్తీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్,ఎస్.శైలజ దంపతులు కలిసి బాలికలకు గాలి పటాలు, నువ్వులు పట్టీలు, బెల్లం పట్టీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.ప్రణీత,రితేష్ శ్రీ వాత్స్‌వ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అయోధ్య అంక్షింతలు పంపిణీ చేసిన కార్పొరేటర్

కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త : ఈస్ట్ మారేడ్‌పల్లిలోని పలు అపార్ట్‌మెంట్‌లలో అయోధ్య అంక్షింతలను మోండా కార్పొరేటర్ కొంతం దీపిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంక్షింతల ప్రధాన్యతను వారికి వివరించారు. ఈ కార్యాక్రమంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ బృందం పాల్గొన్నారు.

భవానీ పంచపదుల మణిహారం సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: డాక్టర్ భవానీ కృష్ణమూర్తి రచించిన లలితాసహస్రం-భవానీ పంచపదులు మణిహారం సంపుటి' ఆవిష్కరణ సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కాలేజ్ ఆఫ్ కెపీ అస్పాలజీ నిర్వహణలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మికవత్త డాక్టర్ అనంతలక్ష్మి హాజరై సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. లలితాదేవి సహస్రనామాలు రూపాలు ఉన్నాయన్నారు. భవానీ తన పంచపదుల స్తోత్ర మణిహారంలో అమ్మవారి నామాలా విశిష్టతను వివరించారని, ప్రతి వారు ఇంటిలోని దేవుడి మందిరంలో ఈ సంపుటిని ఉంచుకుని నిత్యపారాయణం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు నిట్టల కిరణ్మయి, పాండురంగ విఠల్, బాలసుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొనగా సుధ కొలచల అధ్యక్షత వహించారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో తొలుత కవి సమ్మేళనం, అనంతరం కవిసత్కారం జరిగింది.

అంబేద్కర్ కళాశాలలో 'జాతీయ యువజన దినోత్సవ వేడుకలు'

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: 'జాతీయ నిర్మాణంలో యువత పాత్ర' అంశంపై వ్యాసరచన, ఉపన్యాస, వక్తృత్వ పోటీలను బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్క రించుకుని లిటరరీ, సాంస్కృతిక క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. వివేకానందుని స్ఫూర్తితో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులఉ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరిశీలకులుగా ఉండి విద్యార్థుల ఆసక్తిని ప్రోత్సహించారు.

చైనామాంజ అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

సైదాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: నిషేదిత చైనామాంజాను అమ్ముతున్న వ్యక్తిపై కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..హఫీజ్‌బాబానగర్ ఓమర్ కాలనీకి చెందిన మహ్మద్ సమీర్(23) నిషేదిత చైనా మాంజాను అమ్ముతున్న విషయం తెలుసుకున్న పోలీసులు అతడి నుంచి చైనా మాంజాను, చర్కాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలి : నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

జీడిమెట్ల, జనవరి 14, ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కార్మిక నాయకులు చింతల నాగరాజు అన్నారు. ఆదివారం తన నివాసంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో యూనియన్ అధ్యక్షులుగా అన్ని కంపెనీల జనరల్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే 14మందిని గెలిపించుకోవడానికి కార్మిక సెక్టార్ నుంచి కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కార్మికులకు నాగరాజు దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ఒకొక్కటిగా అమలు చేస్తుందని, కార్మికులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కులమతాలకతీతంగా సంక్రాంతి

మహిళలు వేస్తున్న ముగ్గులను పరిశీలిస్తున్న మేకల సారంగపాణి

సికింద్రాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఎంతో ఉత్సాహంగా ప్రజలందరూ జరుపుకోవాలని సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. సీతాఫల్‌మండిలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం గాలిపటాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలను జరుపుకుంటున్నారని చెప్పారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రజలందరూ ఆనందోత్సవాలలో పిండి వంటలతో సందడి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాభిరామ్, ఆకుల నాగభూషణం, దేవుడుకుమార్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు నామినేటేడ్ పదవుల్లో న్యాయం చేయాలి

సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ, నామినేటేడ్ పదవుల్లో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించరాదని, పదవుల్లో 50 శాతం బిసిలకు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ఎఐసిసి అధినాయకత్వం సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. బిసిలకు నామినేటేడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 14 ప్రభాతవార్త: మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆదివారం నెక్‌లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, కె. లక్ష్మణ్‌లను కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరాలకు తెలియజేయాలి

బేగంపేట జనవరి 14,ప్రభాతవార్త : భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నేటి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పల్లవి గ్రూప్ విద్యా సంస్థల ఛైర్మన్ ముల్క కొమురయ్య అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం అంజలి థియేటర్ లో విద్యార్థులకు కొమురయ్య ఆధ్వర్యంలో హనుమాన్ సినిమా ప్రత్యేక షోను ఏర్పాటు చేసారు.విద్యార్థులతో కల్సి సినిమాను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట తో 500 సంవత్సరాల కల నెరవేరుతుందని,హనుమాన్ సినిమా సైతం ప్రజలను ఆకట్టుకుంటుందని,ఆయన అన్నారు.భారతీయ సంస్కృతి,సాంప్రదాయాల్లోని ఔనత్యాన్ని అయోధ్య రామమందిర చరిత్ర చాటి చెప్పేలా తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఉడుతా భక్తిగా విద్యార్థులకు హనుమాన్ సినిమాను తిలకించేలా ఉచితంగా టికెట్లు అందించి విద్యార్థులలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాశ్చాత్య ధోరణులతో మన సాంప్రదాయాలను ఆధ్యాత్మిక విలువలను మరచి పోతున్న తరుణంలో హనుమాన్ లాంటి చిత్రాలు మరిన్ని రావాలని వాటిని ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా థియేటర్ ప్రాంతంలో చిన్నారులు రామనామ స్మరణతో మారుమోగించారు.హనుమాన్ చాలీసాల పఠనం చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీగణేష్ తో పాటు స్కూలు విద్యార్థులతో కల్సి చిత్రాన్ని వీక్షించారు.

17న రోహిత్ వేముల వర్ధంతి సభలు నిర్వహించాలి: వడ్లమూరి పిలుపు

సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: దళిత బహుజన విద్యార్థి, మేధావి రోహిత్ వేముల చక్రవర్తి 8వ వర్ధంతి సభలు ఈ నెల 17న దేశవ్యాప్తంగా నిర్వహించాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి కేంద్రంగా ప్రజాస్వామ్యం, సెక్యులర్, రిపబ్లిక్ సోషలిస్టు భావజాలం వాతావరణంను కాపాడుకోవడానికి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బిజెపి, ఎబివిపి, కాషాయ మాఫియా దోపిడీ రాజకీయాలపై తిరుగుబాటు చేసిన గోప్ప మేధావి రోహిత్ వేముల అని ఆయన కొనియాడారు. ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని, 17న వర్ధంతి సభలు విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. యువతకు స్ఫూర్తి దాత కూడా ఆయనేనని, ఆయన మార్గంలోనే యువత నడవాలని ఆమె సూచించారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం డివిజన్‌లోని డి మార్ట్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ వాసు, కుమార్, మల్లికార్జున్, హరీష్, ఆర్కెబాబు, అర్జున్, కృష్ణ, సురేష్‌గౌడ్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్ కలకలం

మేనమామ సూత్రధారుడిగా గుర్తింపు.. క్షేమంగా ఇంటికి చేరిన బాలుడు

అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: పండుగ వేళ అల్వాల్‌లో బాలుడి కిడ్నాప్ కలకలం రేపింది. ఘటనలో మేనమామ సూత్రదారుడిగా తేలింది. కిడ్నాప్‌కు సంబంధించి బాధిత బాలుడి కుటుంబ సభ్యులు స్థానికుల కథనాలు ఈ విధంగా ఉన్నాయి. ఒల్డ్‌అల్వాల్ సూర్యనగర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కుమారుడు(12) వయసు కిడ్నాప్ హైడ్రామా దాదాపు ఆరు గంటలు పాటు సాగింది. ఆదివారం ఉదయం 9 గంటలు సమయంలో బాలుడు గాలి పటం తీసుకుని సెల్‌ఫోన్‌తో బయటకి వెళ్ళాడు. మద్యాహ్నం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో విషయాన్ని తండ్రి కాలనీ వాసులు పోలీసులకు తెలిపాడు. కాలనీ వాసులు స్థానికంగా ఉన్న సిసి కెమెరాలను జల్లెడ పట్టారు. కారులో బాలుడిని అతని మేనమామ ఎక్కించుకుని వెళ్ళినట్లు గురించారు. అనంతరం బాలుడు తీసుకుని వెళ్ళిన సెల్‌ఫోన్ నుంచి తండ్రికి ఓ వ్యక్తి ఫోన్ చేసి కిడ్నాప్ చేశామని 20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయంలో కాలనీ వాసులు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించాడు. కిడ్నాప్ విషయం తాము చూసుకుంటామని బాలుడి మేనమామ కొద్ది సేపటికి చెప్పినట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా విషయం ముదురుతోందని గ్రహించిన సదురు వ్యక్తి బాలుడిని ఇంటి వద్ద దించడం కొసమెరుపు. మేనల్లుడు రోడ్లుపై తిరుగుతుండగా గుర్తించి ఇంటి వద్ద దించినట్లు మేనమామ పోలీసులకు కాలనీ వాసులకు చెప్పడం విశేషం. పండుగ వేళ బాలుడి ఉదంతం అల్వాల్‌లో కలకలానికి దారి తీసింది.

సాంప్రదాయబద్ధంగా భోగి సంబరాలు

ఎల్.బి.నగర్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎస్ఆర్‌కె పురం మహిళా మండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి రాధా ఆధ్వరంలో వేడుకలు జరిగాయి. భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్లో ఎస్ఆర్‌కె పురం మహిళా మండలి ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా కాలనీలోని మహిళలు, చిన్నారులు వేడుకలు జరుపుకున్నారు. భోగి పండ్లను ఏర్పాటు చేసి పతంగులను ఎగురవేశారు.

సికింద్రాబాద్‌లోని ఎస్‌పీఐటీ మహబూబ్ కాలేజ్‌లో జరిగిన లోహరీ మేళాలో పాల్గొన్న పంజాబీ సేవా సమితి తెలంగాణ సభ్యులు

వైమానిక దళానికి అస్త్ర మిసైల్

అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: భారతీయ వైమానిక దళానికి భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఎయిర్ టు ఎయిర్ (బియాండ్ విజువల్ రేంజ్) అస్త్ర మిసైల్స్ సరఫరాను ప్రారంభించింది. నగర శివారు కంచన్‌బాగ్ బిడిఎల్ కేంద్రంలో అస్త్రను అభివృద్ధి చేశారు. ఆదివారం రక్షా రాజ్య మంత్రి అజయ్ భట్ మిసైల్స్‌ను వైమానిక దళానికి సరఫరాకు ఫ్లాగ్ ఆఫ్ చేయడం జరిగింది. డిఆర్‌డిఓ, బిడిఎల్ సంయుక్తంగా మిసైల్ అభివృద్ధిలో పాలు పంచుకున్నాయి. వాయుసేన ఇప్పటికే పలు దఫాలుగా అస్త్ర మిసైల్‌ను పరీక్షించింది. టార్గెట్‌ను కచ్చితత్వంతో ఛేధించడంతో ఆధునాత ఆయుధం వాయుసేన అమ్ములపొదిలో చేరింది. 100 కిలోమీటర్లు దూరంలోని లక్ష్యాలను ఈ మిసైల్ దాడి చేయడానికి ఆస్కారం ఉంటుంది. అస్త్ర మిసైల్‌ను డిఆర్‌డిఓ, బిడిఎల్ పూర్తి స్థాయిలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో సంయుక్తంగా రూపొందించడం జరిగింది. బియాండ్ విజువల్ ఎయిర్ టు ఎయిర్ మిసైళ్ళు తయారు చేస్తున్న అతి తక్కువ దేశాలు సరసన భారతదేశం నేడు చేరింది. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో బాగంగానే అస్త్ర తయారీ జరిగిందని ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్న రక్షా రాజ్యమంత్రి అజయ్ భట్ తెలిపారు. త్రివిధ దళాలు సాయుధ వ్యవస్థలను మేక్ ఇన్ ఇండియాలో బాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించడానికి కృషి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అస్త్ర, ఆకాష్ క్షిపణిలు ఈ కోవలోకి చెందినవని తెలిపారు. మిత్ర దేశాలు భారత్ తయారు చేస్తున్న క్షిపణి వ్యవస్థలు కోసం ఎదురు చూస్తున్నాయని ఆయన వివరించారు. క్షిపణిలు ఎగుమతులు కోసం భారతీయ కంపెనీలు సిద్దంగా ఉన్నాయన్నారు. అంతకు ముందు రక్షా రాజ్యమంత్రి విజయ్ భట్ బిడిఎల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. బిడిఎల్, డిఆర్‌డిఓ శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా ఆయన

అస్త్ర క్షిపణిలకు ఫ్లాగ్ ఆఫ్ ఇస్తున్న రక్షా రాజ్యమంత్రి అజయ్‌భట్

అభినందించారు. బిడిఎల్ సిఎండి కమడోర్ మాధవరావు(రిటైర్డ్). డిజిఎంఎస్ఎస్ రాజాబాబు వాయుసేనకు చెందిన సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

మాజీ సైనికోద్యోగుల ఉత్సవంలో రక్షా రాజ్యమంత్రి

సికింద్రాబాద్ ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్‌లో జరిగిన 8వ మాజీ సైనికోద్యోగుల ఉత్సవంలో రక్షా రాజ్యమంత్రి అజయ్‌భట్ పాలు పంచుకున్నారు. మాజీ సైనికోద్యోగుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగం పరంగా అందాల్సిన అన్ని వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. దేశ రక్షణ వ్యవస్థ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. సుమారు 1400 మంది మాజీ సైనికోద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు వీర్ నారీలను ఆయన సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సైనిక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సందర్భంగా ప్రదర్శనలు హరిదాసు కీర్తనలు

మినీ శిల్పారామంలో సంక్రాంతి

ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సందర్భంగా ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, బుడబుక్కల జంగమదేవరులు, ఆటలు, పాటలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. బోగి పండుగ సందర్భంగా చిన్న పిల్లలకు బోగి పళ్లు ఉత్సవం నిర్వహించారు. రాముని సిద్ది ఆధ్వర్యంలో సంగీత కచేరీ నిర్వహించారు. బోగి పాటలు, కూచిపూడి నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది. పండుగ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివచ్చారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.

ఘనంగా కరణ్‌బాగ్ మల్లన్న స్వామి కళ్యాణం

స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

సైదాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని మల్లన్న స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ బలిజ మేడలా దేవి, శ్రీ గొల్లకేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణాన్ని భక్తజన సందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం పటం, అగ్నిగుండాలు, గొలుసు తెంపడం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు

ఎల్.బి.నగర్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి నివాసం వద్ద ఆదివారం భోగి సందర్భంగా గంగిరెద్దుల కళాకారులు అనేక విన్యాసాలను ప్రదర్శించారు.

ఘనంగా గోదాదేవి కల్యాణోత్సవం

అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆది వారం గోదాదేవి కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది. వందలాది మంది భక్తులు కళ్యాణోత్సవంలో పాలు పంచుకున్నారు. కళ్యాణోత్సవంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమరణి మర్రి మమతా రెడ్డి పాలు పంచుకున్నారు. ఆలయంలో ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలులో పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య చైర్మన్ రాజీ సంజయ్ గోపాల్ సైంచార్, ఈఓ వీరేశం భక్తులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా గోదా సమేత రంగనాథస్వామి కల్యాణం

చిక్కడపల్లి.. చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయంలో గోదా సమేత రంగనాథస్వామి కళ్యాణం ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్,ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం, 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాల న్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

తెలంగాణ పద్మశాలి మేళా కమిటీ నూతన కార్యవర్గం

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: తెలంగాణ పద్మశాలి మేళాకమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. అధ్యక్షుడిగా భీమనాతిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చిప్ప అనంతరాములు, ప్రధాన కార్యదర్శిగా పాచికంటి నాగమూర్తి, సంయుక్త కార్యదర్శిగా పరికిపండ్ల సుదర్శన్, కోశాధికారిగా చింతకింది జానయ్య, చీఫ్ అడ్వైజర్‌గా ఎస్ఎస్.జయరాజ్ తదితరులు నూతనంగా ఎన్నికైనవారిలో ఉన్నారు. నూతనంగా పద్మశాలి మేళాకమిటీ ఎన్నువారిని అభినందించారు. ఈ నెల 26న ఇందిరాఎపార్కు వద్ద జరిగే పద్మశాలి మేళా-2024 కార్యక్రమం ఉంటుందని, పద్మశాలీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జోడో న్యాయ యాత్రను ప్రజలు స్వాగతించాలి

సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను ప్రజలు స్వాగతించాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. భారత్ జోడో యాత్రను స్వాగతించిన ఆయన తన కారుకు యాత్రకు సంబంధించిన స్టిక్కర్‌ను స్వయంగా అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడతగా రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని అన్నారు. ఈ యాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం దక్కడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జడ్పీ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరివార క్షేత్రంలో ఘనంగా శ్రీగోదాదేవి కల్యాణం

ఆండాళ్ నిలయంలో గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మలకపేట జనవరి 14 ప్రభాతవార్త: మలకపేట శ్రీహరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ సుగురు రమేష్ మాట్లాడుతూ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మ, ఈఓ జోషి, మార్తాండ రావు, సభ్యులు శెట్టి విజయకుమార్, నరపు శ్రీహరి, వనం సత్తేందర్, రమేష్, అగర్వాల్, పారిజాతరెడ్డి పాల్గొన్నారు.

శ్రీఆండాళ్ నిలయంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

ముసారాంబాగ్ శ్రీఆండాళ్ నిలయంలో నిర్వాహకులు లక్ష్మీదేవి, రూపాదేవి, రామకృష్ణ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరిగాయి, ధర్మవాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం భోగి పండుగ పురస్కరించుకొని శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు, సాయంత్రం ఫల శృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు,

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో..

సైదాబాద్.. శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాటయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు, దేవాలయ కార్య నిర్వాణాధికారి శ్రీనివాసశర్మల సమక్షంలో దేవాలయ వేద పండితులు, అర్చకులు స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మేక సురేందర్‌రెడ్డి, ఛాతిరి మధుసాగర్, గూడూరు మధుసూధన్‌రెడ్డి, చీర తిరుమలేష్, నారగోని శ్రీనివాస్ యాదవ్, గోగిరెడ్డి అంజిరెడ్డి, చేగోని సురేష్‌గౌడ్, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, బిల్లకంటి కిరణ్‌కుమార్, మేకల యాదగిరి, ముద్ద కళ్యాణ్‌చక్రవర్తి, బబ్బూరి ఆనంద్‌గౌడ్, సాంబరాజు శైలజ తదితరులు పాల్గొన్నారు.

కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

ఉప్పల్.. ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ కందాడై శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీ మాన్ వెంకటేశ్వరాచార్యులు, శ్రీమాన్ శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని గరుడ వాహన సేవ ద్వారా ఊరేగించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT
AT: MEDCHAL
I.A. No. 134 of 2021
in
O.S.No.789 of 2014
Between:
Smt. B. Devamma @ Meena ...Petitioner/Plaintiff
And
Smt. P. Lakshmamma & others ...Respondents/Defendants
To
Smt. Y. Yandana W/o Y.S. Prasad, aged about 35 years, Occ: Housewife, R/o Flat No. 207, Nagarjuna Homes, Maruthi Estates, Hydernagar, Nizampet Road, Kukatpally, Hyderabad -500072.
...Respondent No.6/ Proposed Defendant No.6
WHEREAS the plaintiff has filed the above suit for Partition and separate Possession along with some other reliefs against the Defendants in respect in of the suit schedule properties, as you are lispendncy purchaser, above I.A. is filed to implead you in the above suit, and as you evading service of above I.A Notices in the above suit addressed to you, as such court ordered this publication for substitute service of notices. Therefore, please take notice of summons in I.A.No. 134 of 2021 in O.S.No.789 of 2014 is now stands posted to **07/02/2024at 10.30 a.m.** for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By Order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Flat No.105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Beside Medchal Court Complex, Medchal-Municipality, Medchal, Malkajgiri

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT
AT: MEDCHAL
I.A. No. 555 of 2017
In
O.S.No.789 of 2014
Between:
Smt. B. Devamma @ Meena ...Petitioner/Plaintiff
And
Smt. P. Lakshmamma & others ...Respondents/Defendants
To
1. Smt. Y. Yandana W/o Y.S. Prasad, aged about 35 years. Occ: Housewife. R/o Flat No. 207, Nagarjuna Homes. Maruthi Estates, Hydernagar, Nizampet Road, Kukatpally, Hyderabad -500072.
...Respondent No.6/Proposed Defendant No.6
2. Smt. Sarita Kumar W/o Manoj Kumar, aged about 40 years, Occ: Housewife, R/o House No.12. Praneeth Homes, Mallampet Village Quthubullapur Mandal, Ranga Reddy District
3. Smt. Mali Kistamma W/o Late Madan Reddy, aged about 65 years, Occ: Housewife, R/o House No.5-24, Doma Village, Doma Mandal, Ranga Reddy District
4. Sri Mantri Satyanaraya S/o Sri Pentaiah, aged about 52 years, Occ: Business, R/o House No.7-228, Sanjaygandhi Nagar, Gajularamaram, Quthubullapur Mandal, Ranga Reddy District
5. Sri S. Raju S/o Sri S. Anjaneyulu, aged about 37 years. Occ: Business, R/o House No.7-13/1, Shambupur Village. Borumpet Grampanchyat. Quthubullapur Mandal, Ranga Reddy District
6. M/s Venkata Praneeth Developers Pvt. Ltd., Office at 3-83/1/a/5, Nizampet, Quthubullapur Mandal, Ranga Reddy District Rep. by its Director Sri K.V.S. Narsinga Rao, S/o K. Nagabushana Rao, Aged about 61 years, R/o House No. 32, Plot No's 28 & 30, Praneeth Natures Bounty, Phase-II, Shambipur village, 7-228, Sanajygandhi Nagar, Borumpet Grampanchyat, Quthubullapur Mandal, Ranga Reddy District.
...Respondent No.7 to 11/Proposed Defendant No.7 to 11
WHEREAS the plaintiff has filed the above suit for Partition and separate Possession along with some other reliefs against the Defendants in respect in of the suit schedule properties, as you are lispendncy purchaser, above I.A. is filed to implead you in the above suit, and as you evading service of above I.A Notices in the above suit addressed to you. as such court ordered this publication for substitute service of notices. Therefore, please take notice of summons in I.A.No. 135 of 2021 in O.S.No.789 of 2014 is now stands posted to **07/02/2024** at **10.30 a.m.** for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By Order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate

రాముడి అక్షింతలతో ముడిమ్యాల గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

చేవెళ్ల, జనవరి 15 ప్రభాతవార్త : అయోధ్య రాముడి పూజిత అక్షింతలను చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో శ్రీరామ మందిర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిర అంక్షితల జన జాగరణ కార్యక్రమం శ్రీరామ నామంతో భక్తిశ్రద్ధలతో భజన కీర్తలతో పాడుకుంటూ కోదండ రామాలయం నుండి గ్రామం లో ప్రతి గడపగడపకు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాము డి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలి గించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలమ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవర్లీ బెస్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలి

ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన అవర్లీ బెస్ట్ టీచర్స్

చేవెళ్ల, జనవరి 14 ప్రభాతవార్త : అవర్లీ బెస్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల మోడల్ స్కూల్, కళాశాల అవర్లీ బెస్ట్ టీచర్స్ శ్రీనివాస్ గౌడ్, రమేష్, శివకుమార్‌లు ప్రొఫెసర్ కోదం డరామ్‌ను కలిశారు.ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లో పనిచే స్తున్న 1241 మంది అవర్లీ బెస్ట్ టీచర్స్‌గా పనిచేస్తున్న వారి యొక్క సమస్యలను కోదండరామ్‌కు వివరించారు. ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. అదేవిధంగా 12 నెలల జీతాలను చెల్లించాలని,ఆటో రెన్యువల్ ఇవ్వాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధం గా రూ.42వేల వేతనం అందించాలని కోరారు. అనంతరం తెలం గాణ రాష్ట్ర అవర్లీ బెస్ట్ టీచర్స్ తరపున వినతి పత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిస్కారం అయ్యే విదంగా చూస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ హామీ ఇచ్చారని తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

జైశ్రీరామ్ నామస్మరణతో మారు మోగిన మేకగూడ

మేకగూడలో అయోధ్య నుంచి తెచ్చిన రాములవారి అక్షింతలను పంచేందుకు తీసుకెళ్తున్న గ్రామస్తులు

నదిగామ, జనవరి 14, ప్రభాతవార్త: అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ హిందూ దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో నదిగామ మండలం మేకగూడలో ఆదివారం అయోధ్య నుంచి తెచ్చిన రాముల వారి అక్షింతలను గ్రామంలో ఇంటింటికి తిరిగి పంచారు. ఈ సందర్భంగా సోములు పద్మారెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరా ముని ఆశీసులతో ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని అయన భగవంతుడిని వేడుకున్నారు. ఈ అక్షింతల పంపిణీలో షాపురం కృష్ణ బండారి రాజు ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ యాదవ్, కురువ పర్వతాలు కమ్మరి వెంకటేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొ న్నారు.

ఘనంగా నల్లపోచమ్మ బోనాలు

చేవెళ్ల,జనవరి 14 ప్రభాతవార్త : చేవెళ్లలో నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో నల్లపోచమ్మ బోనాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఇంటినుంచి బోనాలను తీసుకుని ఊరే గింపుగా పోతురాజుల విన్యాసాలు, ఆటాపాటలతో అమ్మవారికి బోనా లను సమర్పించారు. అమ్మవారికి ఒడి బియ్యాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్య క్రమంలో భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

16న శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర

శామీర్‌పేట, జనవరి 14, ప్రభాతవార్త ఈ నెల 16వ తేదీన శ్రీక్షేత్ర గిరి వేంకటేశ్వరస్వామి జాతర జరుగనున్నందున అధికార యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. మజీద్‌పూర్-ఘణపూర్ గ్రామాల మధ్య గల శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర ప్రతి ఏటా మకర సంక్రాంతి పండుగ మరుసటి రోజు కనుమ పండుగ రోజున జరుగనున్న సం గతి తెలిసిందే. శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు ఈ జాతరను ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట-మేడ్చల్ మండలాల సరిహద్దు ప్రాంతంలో శ్రీక్షేత్రగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఉంది. అయితే దేవాదాయ,ధర్మాదాయ శాఖ వారు మేడ్చల్ మండలం ఘ ణపూర్ గ్రామం తరపున అధికారికంగ జాతర మహోత్సవాన్ని నిర్వ హించటం జరుగుతూ వస్తుంది. అయితే శామీర్‌పేట, మేడ్చల్ మం డలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు శ్రీశ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర రోజున వేలాదిగ తరలివచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకోవటం జరుగుతుంది. 16న మంగళవారం శ్రీవేంకటేశ్వరస్వామి జాతర జరు గనున్నందున ఆ రెండు మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోనున్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త: అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణి కార్యక్రమం మాడ్గుల మండల అందుగుల గ్రామలో సర్పంచ్ విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరాం నినాధాలతో ర్యాలీలు, కలశ శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.కార్యక్రమంలో రమేష్, వెంకటేష్, రాజగోపాల్, పెంటయ్య తదితరులున్నారు.

సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

సర్దార్‌పాపన్నగౌడ్‌కు గౌడ నాయకులు నివాళులు

కౌండిన్య గౌడ సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం గౌడ సంఘం నాయకులు సర్దార్‌పాపన్నగౌడ్‌కు 40వ వారం నివాళులు అర్పించారు. సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపిటిసి సభ్యు లు వేముల కేశవ నాధంగౌడ్ విచ్చేసి పాపన్నకు పూలమాళ వేసి ఆయన సేవ లను కొనియాడారు. ఈసందర్భంగా కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివా స్‌గౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనే యులుగౌడ్, నాయకులు లగ్గోని రమేశ్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, బాన గర్ సురేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, ప్రదీప్‌గౌడ్, కిషోర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నంబి యార్‌గౌడ్, కృష్ణప్రసాద్‌గౌడ్, మల్లేశంగౌడ్, సదాశివులుగౌడ్, శ్రావణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చోరీల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: సీఐ

ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరెళ్లే వారు దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. చోరీల నివారణకు గాను ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ప్రచారం ఆటోకు ప్లెక్సీలు ఏర్పాటు చేసి తిప్పుతున్నామని ఆయన తెలిపారు.. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో బంగారు, వెండి అభరణా లు, నగదును బ్యాంకుల్లోని లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇంటికి సెంట్ర ల్ లాక్‌సిస్టమ్ కల్గిన తాళాన్ని అమర్చుకోవాలని, ఊరికి వెళ్లే స్థానిక పోలీ స్‌స్టేషన్ పట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, కాలనీలో అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాలకు పకడ్బందీగా లాక్ వేయడంతో పాటు చక్రాలకు కూడా తాళం వేయాలని, తిరిగి ఇంటికి వచ్చే వరకు ఇరుగుపొరుగు వారికి ఫోన్ చేసి వాకబు చేయాలన్నారు. ఊరుకు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేయకూడదని, ఇంటి లోపల లైటు వేసి ఉంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత ఉంటుందన్నారు. చెప్పులు తలుపు ముందు వదిలి వేయాలని, పాలప్యాకెట్, పేపర్ వేసేవాళ్లకు ముందుగానే చెప్పాలని లేకుంటే ఇంటి వద్ద వాటిని దొంగలు గమనించి చోరీకి ప్రయత్నించే ఆస్కారముందన్నారు. చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఆటోకు సూచిక బోర్డు ఏర్పాటు చేసి కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో రాచకొండ వాట్సప్ నంబర్ 8712662111 కు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మినిస్టేడియంలో ప్రిమి యం లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారం భించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి బోలింగ్ చేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ... ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని ఆయన అన్నారు. క్రీడలు ఆడటం వల్ల యువకులు శారీరకంగా, మానసింగా దృడంగా ఉంటారని ఆయన సూచించారు. పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొని అందరు కలిసి కట్టుగా క్రీడాలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశం కర్‌గౌడ్, బస్వం, తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, అందె మోహన్, ఖదీర్, రవితేజ, నవీన్, సాయివంశీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

షాబాద్, జనవరి 14, ప్రభాతవార్త : శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమం

అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్థులు

దిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మం డల పరిధిలోని దైవాలగూడ గ్రామంలోని అయోధ్య నుంచి వచ్చిన అక్షిం తల ను గ్రామంలో పంపిణీ చేశారు. ఈసందర ర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తారన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆల య పూజారి వేణు, గ్రామస్థులు జంగయ్య, రమేష్, జయరాం, తిరుపతి, సత్యనారాయణ, వినోద్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడిగా పండ్ల సుభాష్ మాదిగ

బషీరాబాద్,జనవరి 14,ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాశ్ మాదిగ అధ్వర్యంలో ఆదివారం బషీరాబాద్ మండల కేంద్రం లోని ఎం.ఆర్.పి.ఎస్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ,ఉపాధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై బషీరాబాద్ మండల కమిటీ ఎన్నిక చేశారు.ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల కమిటీ అధ్యక్షుడుగా పండ్ల సుభాష్ మాదిగ,అధికార ప్రతినిధిగా కె.మంజునాథ మాదిగ, ఉపాధ్యక్షులుగా మునియప్ప మాదిగ, జి.శ్రీనివాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా హెచ్.సంతోష్ మాదిగ,కార్యదర్శిగా నాగేష్ మాదిగ,ప్రచార కార్యదర్శిగా ఘని మాదిగ, కార్యవర్గ సభ్యులుగా దత్తు మాదిగ,బసప్ప మాదిగ,జె.శ్రీనివాస్ మాదిగను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతి త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరుగబోతుంది అని గుర్తుచేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తేనే మాదిగ మరియు ఉపకులాల ప్రజలకు విద్య, ఉద్యోగ,రాజకీయ సంక్షేమ పథకాల్లో అందరికీ సమాన అవకా శాలు వస్తాయని అన్నారు. భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే మాది గలకు మాత్రం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమం తర్వాతే మాదిగలకు,ఉపకులాలకు స్వేచ్ఛ,ధైర్యం వచ్చాయని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నిర్మాణం చేయడానికి అందరూ కలిసి రావాలని కోరారు.

గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సంఘం సభ్యులు, గ్రామస్థులు

రామలింగేశ్వర పాడుపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం రామ లింగేశ్వర పొదుపు సంఘం అధ్యక్షుడు కృష్ణాజీ ఆధ్వర్యంలో గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిం చారు. అనంతరం గెలుపొందిన మహిళలకు నిర్వహకులు, గ్రామ పెద్దలు తదితరులు కలిసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శ్రీజ, రెండవ బహుమతి సంగీ తలు దక్కించుకున్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి, పాలక వర్గం సభ్యులు, గ్రామస్థులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బైంసా ఎంపిపి రజాక్‌కు ఎంపిపి వైఎస్ఆర్ అభినందన

బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త: బిజెపి నుంచి బైంసా ఎంపిపిగా ఎన్నికైన అబ్దుల్‌రజాక్‌ను ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలో అధికారమార్పు జరిగిన తర్వాత జరిగిన మొదటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం వర్గానికి చెందిన అబ్దుల్‌రజాక్ నిర్మల్ జిల్లా బైంసా ఎంపిపిగా ఎన్నిక కావడంతో ఆయన వెళ్లి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులుగా ఉన్న సుదర్శన్‌రెడ్డి బైంసా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావును కలిసి ఆయన సమక్షంలో బైంసా ఎంపిపి రజాక్‌ను సత్కరించి అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ సర్కారు రాజ్యాంగ బద్దంగా స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను విడుదల చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. సబ్‌కాసాత్‌సబ్‌కావికాస్ అనే నినాదం కాదు మాపార్టీ విధానం అని బిజెపి పార్టీపై ప్రత్యర్థి పార్టీల విమర్శలు, అపోహలు మాత్రమే నిరుపిస్తూ బైంసాలో బిజెపి నుంచి రజాక్ ఎంపిపిగా ఎన్నిక కావడం శుభపరిమాణం అని పేర్కొన్నారు. బిజెపి నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేశ్, అశోక్, వంశీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘట్‌కేసర్‌లో పోరుగర్జన కరపత్రం ఆవిష్కరణ

ఘట్‌కేసర్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త: పారిశుద్య కార్మికులను పర్మనెంట్ చేయాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్లు కల్పించాలని ఎంఆర్‌పిఎస్-టిఎస్ రాష్ట్ర కార్యానిర్వ హక అధ్యక్షులు మీసాల మల్లేశ్ మాదిగ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఆదివారం పోరుగర్జన సభ కరపత్రాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఫిబ్రవరి 24 వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోరుగర్జనసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు శ్రీనివాస్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మీసాల మల్లేశ్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. అన్ని కులాకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుల, వృత్తిదారులకు న్యాయం చేసిన మాదిగ, ఉపకులాలకు మాత్రం ఏలాంటి ప్రయోజనం కల్గలేదని మల్లేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాలకు చెందిన డప్పు, చెప్పు వృత్తులకు పించన్, పారిశుద్య కార్మికును పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 24న తలపెట్టిన పోరుగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బండారు రాందాస్, తోక బాలయ్య, గంగారం అంజయ్య, కప్పరగళ్ల మహిపాల్, ఇరిటం శ్రీనివాస్, బొడ్డు నర్సింగ్‌రావు, మొల్గరం ఎల్లేశ్, మన్నె నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు 43వ వారం జ్ఞానమాల..నివాళి

ఎదులాబాద్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్-అంకుశాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి 43వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. మర్రివల్లిగూడ గ్రామ ముస్లిం సోదరులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళుల అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు గుమ్మడి దుర్గేశ్, ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, కోశాధికారి బద్దం శంకర్, సలహాదారులు గుమ్మడి ధనంజీ, బద్దం శ్రీశైలం, శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు బద్దం నాగరాజు, కమిటీ సభ్యులు ఏడుకొండలు, మనోజ్, బద్దం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

మాడ్గుల, జనవరి 14, ప్రభాతవార్త: సంక్రాంతి పండగను పురస్కరించుకొని జ్ఞాన పథం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని సద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వేదికగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఆర్కపల్లి గ్రామంలో పోటీల్లో మహిళలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రయాంక రూ.10వేలు మొదటి బహుమతి, చైతన్య రూ.5వేలు రెండవ బహుమతి, మనీష రూ.3వేలు మూడవ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో మాజి ఎంపిపి అన్నపాక జంగయ్య, మాజి సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు లక్ష్మమ్మ, నాయకులు దండు శ్రీనివాస్ గౌడ్‌అరవింద్, రాములు, జంగయ్య, హైమావతి, హల్సన తదితరులున్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

బషీరాబాద్,జనవరి 14,ప్రభాతవార్త: నియమ నిష్టలతో 41 రోజుల అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప భక్తులు ఆదివారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి పదునెట్టంబడి శబరిమలకు బయలు దేరారు.ఎక్మాయి రామాలయంలో నారా యణ గురుస్వామి,అంబప్రసాద్ గురుస్వామి చేతుల మీద ఇరుముడి కట్టుకున్న స్వాములు శరణు ఘోషతో పురావీదుల గుండా బయలుదేరారు.శబరి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములకు గ్రామస్తులు పూలు జల్లి సాగనంపారు.

కొత్తూర్‌లో ఘనంగా భోగి పండుగ సంబరాలు

భోగి మంటలు వేసిన ప్రజలు

కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త : మూడు రోజుల పాటు జరిగే సం క్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా కొత్తూర్ పురపాలిక కేంద్రంలో తొలిరోజు బోగి వేడుకలను ప్రజలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. కొత్తూర్ పుర పాలికతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి బోగి పండుగ సంబురాలను ఆదివారం తెల్లవారుజామున బోగిమం టలతో ప్రారంభించి తెల్లవారు జామున లేచి బోగి మంటలు వేశా రు. బోగి మంటల చుట్టూ ప్రజలు ఆటపాటలతో సందడి చేశారు. తదనంతరం తమ ఇళ్ల ముందు వాకిళ్లను రంగురంగుల ము గ్గులతో అలంకరించి ముంగిళ్లలో పాలను పొంగించి, చిన్న పిల్లల తలలపై బోగి పళ్లను పోశారు. పిల్లాపాపలు బంధుమిత్రులతో కలిసి రంగురంగుల గాలిపటాలను ఎగురవేస్తూ రకరకాల పిండి వం టలు రోజులను ఆస్వాదిస్తూ రోజంతా ప్రజలు ఆనం దోత్సాహాలతో గడుపుతూ బోగి పండుగను ఘనంగా జరుపు కున్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణం

ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం

మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త ఃి మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ శివారులో గల శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం లో గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ సంద ర్భంగా వేద పండితుల మత్రోశ్చరణల మద్య ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్య నాయక్, ఎంపిటిసి సభ్యురాలు అంకిత రవి నాయక్, ఆలయ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలు

మునీరాబాద్‌లో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి

మేడ్చల్, జనవరి 14, ప్రభాతవార్త ఃి మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ గణేష్, మాజీ ఎంపిపి విజయలక్ష్మీ, ఉప సర్పంచ్ నర్సింగ్ రావు, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి

వాలీబాల్ క్రీడలను ప్రారంబిస్తున్న యువ నాయకుడు బొలుసని శ్రీధర్‌రెడ్డి

కుల్కచర్ల; జనవరి 14 ;ప్రభాతవార్త; క్రీడలతో శారీరక దారు ఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాటశాలలో లోకల్ టీమ్స్ చాంపియన్స్ వాలీబాల్ క్రీడలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువకులు స్నేహపూర్వ